www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 7 డిసెంబర్ 2023

5

తూర్పుగోదావరి



## 9న అటానమస్ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ అటానమస్ కళాశాలలో ఈ నెల 9న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. కళాశాల అంబేద్కర్ సెమినార్ హాల్లో వైజాగ్‌కు చెందిన నిర్మాణ్ ఆర్గ సంస్థతో కలిసి జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి హరనాథ్ రెడ్డి తెలిపారు. ఈ డ్రైవ్‌లో నవత ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్, పేటిఎం, అరబిందో ఫార్మా, డైకిన్ ఎసి, హెటిరో ల్యాబ్స్, హీరో మోటార్ కార్ప్, టాటా కాపిటల్ ఫైనాన్స్, శ్రీ రామ్ చిట్స్ అండ్ ఇన్సూరెన్స్, ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్, నియోలింక్ కంపెనీ, అపోలో ఫార్మసీ వంటి సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. ప్రారంభ వేతనం రూ.12 వేల నుంచి రూ.20 వేల వరకు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 7386662879, 9685218818లో సంప్రదించాలన్నారు.

# నష్టం మిగిల్చిన మిచౌంగ్

- నీట మునిగిన పంటలు
- పంటనష్టంపై యంత్రాంగం కసరత్తు
- పంటనష్టం సర్వేపై సిఎం ఆదేశాలు

**మిచౌంగ్ తుపాను అనంతరం పంట నష్టాలు తేలుతున్నాఇయ. భారీ వర్షాలు పంటలను ముంచెత్తాయి. వామపక్షాల నాయకుల, పలువురు ప్రజాప్రతినిధులు నష్టపోయిన పంటలను పరిశీలించారు. సిఎం వైఎస్.జగన్ అమరావతి నుంచి కలెక్టర్, ఎస్‌పిలు ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట నష్టాలపై ఎన్యుమరేషన్ నిర్వహించాలని ఆదేశించారు.**

:: ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, యంత్రాంగం ::



దేవరపల్లి మండలం దుద్దుకుర్రులో భారీ గాలుకు నేలకొరిగిన వరి

**రాజమహేంద్రవరం రూరల్ :** మిచౌంగ్ తుపాను కారణంగా జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సంభవించిన పంట నష్టాలను గుర్తించి రైతులకు పూర్తి భరోసా ఇచ్చే విధంగా ఎన్యూమరేషన్ చేయాలని జిల్లా ప్రత్యేకాధికారి, సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి నుంచి సిఎం వైఎస్.జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ హాల్ నుంచి ప్రత్యేకాధికారి వివేక్ యాదవ్, కలెక్టర్ మాధవీలత, జెసి తేజ్ భరత్, ఎస్‌పి పి.జగదీష్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం వివేక్ యాదవ్ మాట్లాడుతూ తుపాను కారణంగా దెబ్బతిన్న రహదారులను గుర్తించి అత్యంత ప్రాధాన్యతతో వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైన్లు మరమ్మతులు చేపట్టడంతో పాటు, శానిటేషన్‌పై దృష్టి సారించాలన్నారు. పొలాల్లో నీరు నిలువ ఉండి పంటలు నష్టపోయిన ప్రాంతాలలో వ్యవసాయ శాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాలు నమోదు చేసుకుంటున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ, రక్షణ భద్రత విషయంలో సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేస్తున్నామని చెప్పారు. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి ఆఫ్‌లైన్ విధానంలో మిల్లులకు తరలించినట్టు జెసి ఎన్.తేజ్‌భరత్ మాట్లాడారు.

**చాగల్లు** తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మండలంలోని పలు గ్రామాల్లో నష్టపోయిన పంటలను సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, కంకటాల బుద్ధుడు మాట్లాడారు. హోమ్ మంత్రి, ఎంఎల్‌ఎ గడపగడపకూ కార్యక్రమానికి వచ్చినప్పుడు రైతులకు తారు బల్లలు కొనుగోలు చేసి అందించాలని కోరినప్పటికీ స్పందించలేదన్నారు. చేతికొచ్చిన అరటి తోటలు నేలమట్టమయ్యాయని, లోతట్టు ప్రాంతాల్లో మినప, వేరుశనగ తోట ముంపునకు గురయ్యాయని తెలిపారు. ఈ బృందంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్ బాబు, కొడవటి వెంకటరాయుడు తదితరులు ఉన్నారు.

మండలంలో అరటి తోటలు నీట మునిగాయి. 13 ఎకరాల వరి రాశులు నీట మునిగిపోయాయి. వర్షం గాలులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చాగల్లు మండలం మార్కొండపాడులో చెట్లు పడి నాలుగు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ వద్ద చెట్టు కొమ్మలు పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

**గోకవరం** మండలంలో ముంపునకు గురైన పంట పొలాలను ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పరిశీలించారు. గోకవరం, కృష్ణునిపాలెం, తంటికొండ, గుమ్మళ్లదొడ్డి, బావాజీపేట, వీరలంకపల్లిలో ఆయన పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. వరి కళ్లాల్లో తడిసిన ధాన్యాన్ని స్వయంగా రైతులు అధైర్యపడవద్దని తడిసిన రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. మురళీ నగర్‌లో తుపాను వల్ల ఊరకాలువ ఉధృతంగా ప్రవహించడం వల్ల పెరుమళ్ళ సోమాలమ్మకు చెందిన ఇల్లు ధ్వంసం అయింది. ఆమె ఇంటిని వైసిపి నాయకులు పరిశీలించారు. ఆమెను ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ మండలంలో పలు గ్రామాల్లో పాడైన పంట పొలాలను, నీటి మునిగిన పొలాలను పరిశీలించారు.

**పెరవలి** మండలం ఖండవల్లిలో ఎర్ర వంతెన వద్ద నివాసముంటున్న కోలా స్వామి, నవబత్తుల పరుశు రాముడు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయి గోడలు పడిపోయేలా ఉన్నాయి. మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఖండవల్లి, ముత్యాలవారిపాలెం, ముక్కామల, ఉమ్మడివారిపాలెంలో పర్యటించారు.

**తాళపూడి** మంగళవారం రాత్రి నుంచి బుధవారం దయం వరకు తాళ్లపూడిలో భారీ ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. పలు గ్రామాల్లో విద్యుత్, టెలిఫోన్ స్తంభాలు భారీ వక్షాలు, అరటి, చెరకు పంటలు నేల వాలాయి. పురవీధులతోపాటు పల్లపు ప్రాంతాలలోకి వర్షపు నీరు చేరి చిన్న సైజు చెరువుల్లా దర్శనమిచ్చాయి. గజ్జరం గ్రామంలో కొత్తచెరువు గండి పడడంతో నీరు ఆర్ అండ్ బి రోడ్ నుంచి పంట పొలాల్లోకి చేరింది. పెద్దేవం తిరుగుడు మెట్ట రహదారిపై నీరు చేరడమే కాక భారీ వృక్షం రోడ్డుపై అడ్డంగా పడిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రావూరుపాడులో అరటి తోటలు నేల వాలాయి. ప్రక్కిలంకలోని బిసి, ఎస్‌సి కాలనీలతో పాటు గ్రామ వీధుల్లో వర్షపు నీరు చేరి బయటకు పోయే మార్గం లేకపోవడంతో అధికారులు తాళ్లపూడి వైపు గల ఆర్ అండ్ బి రోడ్డున పగలగొట్టి వర్షపునీరు పోయేలా చర్యలు తీసుకున్నారు. తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురంలో లోతట్టు ప్రాంతాల్లోని 61 కుటుంబాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించినట్టు తహశీల్దారు టి.రాధిక తెలిపారు.

**సీతానగరం** తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి రాజానగరం ఇన్‌ఛార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి పర్యటించారు. సీతానగరం, కోరుకొండ మండలాల్లో ముంపునకు గురైన ప్రాంతాలను, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు.

**కడియం** రెండు రోజులు కురిసిన వర్షాలు, వీచిన పెనుగాలులు రైతులకు, ప్రజలకు అపార నష్టం మిగిల్చాయి. మండలంలోని పలు గ్రామాల్లో వరిచేలు నేలనంటి నీటి మునిగాయి. ధాన్యం రాశులు వర్షం నీటిలో పూర్తిగా తడిసి, నీటిలో ఉండిపోయాయి. పూల తోటలు, నర్సరీలు, అరటి తోటలకు తీవ్ర నష్టం సంభవించింది. కడియంలో ఒక ఇంటి గోడ కూలిపోయింది. కొన్ని గ్రామాలు వీధులు జలమయమయ్యాయి.

**దేవరపల్లి** దుద్దుకూరులో కరెంటు స్తంభాలు భారీ వక్షాలు నేలకొరిగాయి. దేవరపల్లిలో భారీ వర్షానికి ప్రధాన రహదారిపై వరద పోటెత్తి పల్లపు ప్రాంతంపై పడటంతో అప్రమత్తమైన ప్రజాప్రతినిధులు అధికారులు హుటాహుటిన ప్రధాన రహదారిపై మధ్యలో ఉన్న డివైడర్ తొలగించి వరద ముప్పు నుండి ప్రజలు రక్షించారు.

**గోపాలపురం** అసిస్టెంట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డిటి కృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి రాజారావు, గ్రామాల్లో పర్యటించారు. వరద తీవ్రతకు పలు పంటలు నష్టం వాటిల్లిందని, పలు ఇళ్లు ధ్వంసం అయ్యాయని తెలిపారు.



రాజానగరంలో నీట మునిగిన చేలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు అరుణ్, తదితరులు

## ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి : సిపిఎం

**రాజానగరం** పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, బి.రాజులోవతో కూడిన పార్టీ బృందం రాజానగరం మండలం రాజానగరం, పరిజిల్లిపేట, కలవచర్ల, నరేంద్రపురం, వెలుగుబంద గ్రామాలలో పర్యటించింది. నష్టపోయిన వరిపంటలను పరిశీలించారు. రైతుల కష్టాలను, నష్టాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తుపాను జిల్లాలో రైతులకు తీరని వేదన మిగిల్చిందన్నారు. ఎకరాకు పెట్టుబడి రూ.50 వేలు అయ్యిందని, తుపాను వల్ల సర్వం కోల్పోయామని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రెండు రోజులుగా వర్షాలు పడుతున్నా కింది స్థాయిలో ఎక్కడ పంట నష్టపోయిందో ఇప్పటివరకు రైతుల నుంచి సమాచారం సేకరించలేదన్నారు. విఎఎలపై బాధ్యత పెట్టేసి, తహశీల్దార్లు, మండల స్థాయి అధికారులు పంటనష్టంపై అశ్రద్ధ వహించినట్టు కనిపిస్తోందన్నారు. చాగల్నాడు ఎత్తిపోతల కాలువకు పరిజిల్లిపేట వద్ద గండి పడి కోసిన వరి పనులు, కుప్పలు తడిసిపోయాయని తెలిపారు. పంట నేలమీద పడిపోయి ధాన్యం తడిసిపోయిందని చెప్పారు. బలహీనంగా ఉన్న కాలువ గట్టును పటిష్టపరచాలని అన్నారు. మండల అధికారులు ఇప్పటికైనా మండలంలోని అన్నిగ్రామాల్లో స్వయంగా పరిశీలించి పంట నష్టపరిహారం అంచనా వేసి రైతులకు ఇవ్వాలని, రైతులను ఆదుకోవాలని, పంట నష్టపరిహారం అవినీతి, పక్షపాతం లేకుండా పంట నష్టపోయిన వారికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



చాగల్లులో ధ్వంసమైన అరటి



కడియంలో నీట మునిగిన ధాన్యపు రాశి



తాళ్లపూడిలో వర్షపు నీరు పోయేందుకు మార్గం చేస్తున్న యంత్రాంగం

## అటానమస్ కళాశాలకు రోలింగ్ షీల్డ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ అటానమస్ కళాశాల కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ నిర్వహించిన అకడమిక్ ఫెస్ట్‌లో రోలింగ్ షీల్డ్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె తెలిపారు. 168 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పాల్గొనే ఈ అకడమిక్ ఫెస్ట్‌లో తమ డిగ్రీ కళాశాల మూడు విభాగాల్లో మొత్తం 19 అవార్డులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచి రోలింగ్ షీల్డ్ సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీశైల శాస్త్రి, నోడల్ రిసోర్స్ సెంటర్ కో ఆర్డినేటర్ చేజెర్ల సంజీవ్ కుమార్, కళాశాల అకడమిక్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.సంజీవ్ కుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## తుపాను బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

కాతేరులోని సంజయ్ గాంధీ నగర్‌లో పూరిగుడిసె మునిగిపోయిన రాయి.మార్తా, రాయి మేరీలకు వైసిపి రాజమండ్రిరూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబాలకు నిత్యావసర సరుకులు, రైస్ బ్యాగ్, కూరగాయలు అందించారు. ఆచంట కల్యాణ్, పెనుమాక సునీల్, తాడి ఆనంద్, బూర దిలీప్ పాల్గొన్నారు.

**బాలరాజుకు చందన పరామర్శ**

ఇటీవల వైసిపి నాయకుడు శ్రీరంగం బాలరాజు తండ్రి సత్యనారాయణ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని చందన నాగేశ్వర్ పరామర్శించారు.

## ఉత్సాహంగా వికసిత్ భారత్ యాత్ర

ప్రజాశక్తి-కడియం

మాధవరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల సత్యనారాయణ (చంటి) అధ్యక్షతన గ్రామంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సభలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీధర్, ఎంఇఒ నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి శిరీష పాల్గొన్నారు.

## గణేష్‌కు ఎంఎల్‌ఎ చంటిబాబు పరామర్శ

ప్రజాశక్తి- గోకవరం

అనారోగ్యంతో బాధ పడుతున్న క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ దంపతుల కుమారుడు వరసాల గణేష్‌ను ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట దాసరి రమేష్, కర్రి శివరామకృష్ణ, బిజ్జి రాజు, మచ్చ మోహన్ పాల్గొన్నారు.

## మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తికి యనమల పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్ తండ్రి రామచంద్రరావు ఇటీవల మరణించారు. దీంతో టిడిపి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి బుధవారం సీతానగరంలో పెందుర్తి వెంకటేష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.



వెంకటేష్‌ను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు




కరపత్రం విడుదల చేస్తున్న అపుస్మా సభ్యులు

## తెలుగు మహాసభల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

జనవరి 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించనున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని అపుస్మా జిల్లా అధ్యక్షుడు నందిగం భాస్కర రామయ్య పిలుపు ఇచ్చారు. వేలివెన్ను అన్నపూర్ణ విద్యాసంస్థల ఆవరణలో ఆయన బుధవారం తెలుగు మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బి.రవిబాబు, సిహెచ్.నాగభూషణం, పి.కేశవమూర్తి, ఎం.రామకృష్ణ, కె.కనకదుర్గారావు, ఐ.జగదీష్, ఎ.రాజేష్, జి.ఆనంద స్వామి, ఎస్.వెంకటస్వామి, పివి.రవికుమార్, యు.నరేష్, వైవి.ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.





# అంబేద్కర్‌కు పలువురి ఘన నివాళి


**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**రాజమహేంద్రవరం** గోకవరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక న్యాయంకోసం జీవితాన్ని త్యాగం చేసి మనకు రాజ్యాంగం ఇచ్చారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి భూస్థాపితం చేయాలని చూస్తోందని, పౌరహక్కులు, ప్రాథమిక హక్కులను రద్దు చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి బి.పవన్, జిల్లా కమిటీ సభ్యుడు బి.రాజులోవ, నాయకులు వి.రాంబాబు, ఐ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కోటగుమ్మం వద్ద డిఇఒ కార్యాలయంలో అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. ఎడి వి.వెంకట్రాజు, ఛాయాదేవి, శ్రీనివాస్,విజయ్ వర్ధన్, జయంతి శాస్త్రి, జె.శ్రీనివాసరావు, కుమారి, నాగలక్ష్మి పాల్గొన్నారు. **రాజమండ్రి రూరల్** వైసిపి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించారు. కొప్పినీడి ప్రసాద్ బాబు, పెయ్యల రాజేష్, పెనుమాక సునీల్, తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** మెయిన్ బజారులో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రముఖ కవి, బహుజన రచయితల వేదిక కన్వీనర్ నేలపూరి రత్నాజీ ఘనంగా నివాళులర్పించారు. కరివేదల రత్నరాజు, వారా రాజు, కంచుమర్తి సుబ్బారావు పాల్గొన్నారు. **కడియం** జెడ్‌పి పాఠశాలలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఆర్ఎస్ఎన్.మూర్తి, సాపిరెడ్డి కామేష్, కుసునూరి బాబులు, కందా రాజు, సర్కార్ బాషా పాల్గొన్నారు. **గోకవరంలో** వైసిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ పంచాయతీ కార్యాలయంలో, ఉండ్రాజవరం శాఖా గ్రంథాలయంలో, కాల్దారిలో చెట్టే సృజన్‌రావు నివాళులర్పించారు. **కొవ్వూరు రూరల్** బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుకూరి దొరయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. **గోపాలపురం** అంబేద్కర్ పాఠశాలలో ఫోటో ఎగ్జిబిషన్, బుక్స్ ఎగ్జిబిషన్‌ను ప్రిన్సిపాల్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. **పెరవలిలో** ఎంపిపి కె.సీతారామ్ ప్రసాద్, ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ నివాళులర్పించారు. పెరవలి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి బిఎస్‌పి రాష్ట్ర కో ఆర్డినేటర్ గుమ్మపు చిత్రచేన్ నివాళులర్పించారు. **నిడదవోలు** టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. **దేవరపల్లి** టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో సువర్ణ రాజు, గన్నమని కృష్ణ నివాళి అర్పించారు. **గోకవరం** దేవి చౌక్ సెంటర్‌లో టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ నివాళులు అర్పించారు.



గోపాలపురంలో..



రాజమహేంద్రవరంలో..

## ఎస్ఎస్‌సిలో కీర్తి నాయుడు హ్యాట్రిక్ విజయం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్



ధవళేశ్వరం కొత్తూరువీధికి చెందిన అంబటి కీర్తినాయుడు కేంద్రప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన కస్టమ్స్ డిపార్ట్మెంట్‌లో ఇన్‌స్పెక్టర్ ఉద్యోగ పరీక్షలో అర్హత సాధించింది. ఎస్ఎస్‌సి వరుస నోటిఫికేన్లలో కీర్తి హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకోవడం విశేషం.

## అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి -గోకవరం

తమ సమస్యలపై అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి అంగన్‌వాడీలు బుధవారం నిరసన తెలిపారు. కోరుకొండ ఐసిడిఎస్ యూనియన్ అధ్యక్షురాలు ఎం.మాలతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ ఎం.వెంకటలక్ష్మి, కె.సుబ్బలక్ష్మి, ఎంవి.వరలక్ష్మి, టి.శ్రీదేవి, కెఎల్.కుమారి పాల్గొన్నారు.



విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

# నేరాలు ఘోరాలు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట స్టేషన్ సెంటర్‌లో మోటార్ సైకిల్‌పై వెళుతున్న తండ్రీ, కూతుర్లను బుధవారం వెనుక నుంచి లారీ అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో మండలంలోని పనసపాడు గ్రామానికి చెందిన నర్సు దొమ్మేటి సత్యవతి(35) తండ్రి కళ్ళముందే దుర్మరణం చెందింది. స్థానిక పోలీసుల వివరాల ప్రకారం.. సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న సత్యవతిని విధులకు హాజరయ్యేందుకు తండ్రి మోటార్ సైకిల్‌పై తీసుకు వెళుతుండగా స్థానిక స్టేషన్ సెంటర్లో వెనకనే వస్తున్న లారీ మోటారు సైకిల్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో రోడ్డుపై పడిపోయిన సత్యవతి అపాస్మారక స్థితికి చేరుకోగా ఆమెను చికిత్స నిమిత్తం అచ్చంపేట గ్రామంలోని మెడికోవర్ ఆసుపత్రికి తరలించగా ఆమె మృతి చెందింది. ఈ ప్రమాదంపై సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



స్వాధీనంచేసుకున్న బంగారం నగలతో డిఎస్‌పి తదితరుల

## అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-మండపేట

దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లాల దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి రూ.8 లక్షల విలువైన 85 గ్రాముల బంగారం, 3కేజీల వెండి, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్‌ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇటీవల కాలంలో మండలంలోని అర్తమూరు, వేములపల్లి, ఏడిద, తాపేశ్వరం, మండల కేంద్రమైన రాయవరం, రామచంద్రాపురం మండలం లోని సత్యవాడ గ్రామాల్లో జరిగిన వరుస దొంగతనాలు జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో రూరల్ సిఐ కె.శ్రీధర్ కుమార్ పర్యవేక్షణలో రూరల్ ఎస్‌ఐ బళ్ళా శివకష్ణ, క్రైం సిబ్బంది ఏసు కుమార్, నారాయణలు బందాలుగా ఏర్పడి నిందితుల కోసం కోసం గాలింపు చర్యలు చేపట్టారన్నారు. బుధవారం ఉదయం నెంబరు ప్లేటు లేని వాహనంపై జడ్.మేడపాడు వంతెనపై అనుమానాస్పదంగా ఉన్న పిల్లి సురేష్, ఉండి శివసుబ్రహ్మణ్యం, బొగడా శ్రీనునాగేశ్వరరావులను అదుపులోకి తీసుకుని విచారించారన్నారు. కోనసీమ, గుంటూరు జిల్లాల్లో నేరం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారన్నారు. వీరివద్ద నుంచి చోరీకి పాల్పడిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తుకు సహకరించిన సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు.

## రత్నగిరిపై యాత్రికులకు గాయాలు

ప్రజాశక్తి - అన్నవరం

వీర వెంకట సత్యనారాయణ దేవస్థానం రత్నగిరి కొండపై షెడ్డు విరిగి పడటంతో ఇద్దరు యాత్రికులు గాయపడ్డారు. వార్షిక కళ్యాణ వేదిక ఉన్న షెడ్డు విరిగిపోయింది. దీంతో ఆ షెడ్డులో విశ్రాంతి తీసుకుంటున్న సత్తెనపల్లి, గొల్లపల్లి ప్రాంతాలకు చెందిన ఆదిలక్ష్మి, గురమ్మ గాయపడ్డారు వీరికి స్థానికంగా ప్రాథమిక వైద్యాన్ని అందించి కాకినాడ జిల్లా ఆసుపత్రికి తరలించారు.



కలెక్టర్ కు తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న జ్యోతుల నెహ్రూ

## రైతులను తక్షణమే ఆదుకోవాలి: నెహ్రూ

ప్రజాశక్తి - కాకినాడ

కళ్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, తక్షణమే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కోరారు. తడిసిన ధాన్యాన్ని నమూనాగా తీసుకుని ఆయన బుధవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకి కలిసి రైతుల ఇబ్బందులను వివరించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ పద్ధతిలో కాకుండా ఉన్న ధాన్యాన్ని ఎటువంటి నిబంధనలు లేకుండా ధాన్యంను కొనుగోలు చేయాలని సూచించారు. దీనిపై కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు తగురీతిలో ఆదేశాలు జారీ చేశారు. ధాన్యంను ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేయాలని ఆదేశించడంపై జ్యోతుల నెహ్రూ ధన్యావాదాలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జిల్లా వికలాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు ఉన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న వైస్ చైర్మన్ సాయి ప్రసాద్

## క్రీడా సామగ్రి కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి సంబంధించి వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాట్మెంటన్ తదితర క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రి కిట్లను మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పట్టణ పరిధిలోని 14 సచివాలయాలకు సంబంధించి ఈ కిట్లును ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కట్టా రాజబాబు, కొట్టి కిషోర్ పవన్, ఆరెళ్ల వీర రాఘవ, విడదాసరి నాగేంద్ర, కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి యువరాజ్, చిత్రంలో కలెక్టర్, జెసి

18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు కావడంతోపాటు రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకు అనుగుణంగానే ఓటర్ల జాబితా సవరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక అధికారి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.యువరాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన సంక్షిప్త సవరణ జాబితా-2024పై ఇఆర్‌ఒలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల సవరణకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పక్క రికార్డులు నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు సచివాలయల్లో నోటీసులను ఉంచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఒలు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపకల్పనకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా జిల్లాలో ఎస్ఎస్ఆర్-2024 రూపకల్పనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1,637 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 15,82,112 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 7,80,027 మంది పురుషులు 8,01,898 మంది స్త్రీలు, 187 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. ఫాం 6, 7, 8 లకు సంంధించిన క్లైములు 3,30,383 వచ్చాయని, అందులో 2,99,958 పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన 30425 దరఖాస్తులను గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈనెల 26 నాటికి పూర్తిస్థాయిలో దరఖాస్తులను పరిష్కరించి, 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, డిఆర్‌ఒ కె.శ్రీధర్ రెడ్డి, ఇఆర్‌ఒలు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు ఎన్.యువరాజ్ నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ పాఠశాలలో ఉన్న 55వ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

## రైతులపై టిడిపి మొసలి కన్నీరు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

లేని పోని విమర్శలు చేస్తూ బురద చల్లడమే లక్ష్యంగా పెట్టుకున్న టిడిపి నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకొంటుందని పెదబ్రహ్మదేవం గ్రామ ఎంపిటీసీ మలకల సూర్యారావు (సూరిబాబు), గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ తదిత రులు విమర్శించారు. బుధవారం సాయంత్రం సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామం అన్నపూర్ణ ఎత్తిపోతల పథకం వద్ద రైతులతో సమాశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ ఎప్పటికప్పుడు తుపాన్‌పై సమీక్షలు చేస్తూ, జిల్లా కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు మిచౌంగ్ తుఫాన్ వర్షాలపై అప్రమత్తం చేస్తున్నారని, ప్రతీ ధాన్యం గింజా ప్రభుత్వం కొంటుందని రైతులు అధైర్య పడవద్దన్నారు. ఇది జగన్ ప్రభుత్వం రైతులు అధైర్య పడవద్దన్నారు. టి డి పి నాయకులు మొసలి కన్నీరు ఒలకపోస్తూ హడావిడి చేస్తూ తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిసు_న్నారని, రైతుల మనోధైర్యాన్ని కుంగదేస్తున్నారని మలకల సూరిబాబు అన్నారు. ఈ ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏమి చేయాలో అన్నీ చర్యలు చేస్తుంది అని సూరి బాబు చెప్పారు. గ్రామం లో పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ నీలపాల సత్యనారాయణ, సోసైటి అధ్యక్షులు మలకల పేపకాయల సత్తిబాబు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక భానుగుడి పోలీస్ కన్వెన్షన్‌లో హోంగార్డు 61వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ పాల్గొని హోంగార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1963 డిసెంబరు 6న రాష్ట్రంలో హోంగార్డ్ ఆర్గనైజేషన్ ప్రారంభం అయ్యిందని, పోలీసు శాఖకు అనుబంధంగా ప్రజలకు విశేష సేవలు అందిస్తోందని తెలిపారు. జిల్లాలో హోంగార్డ్సులు పోలీసు స్టేషన్లు, సర్కిల్స్, ట్రాఫిక్ రెగ్యులేషన్, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్, శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను ఆరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా నిలవడం ప్రశంసనీయమని అన్నారు. సమాజ సేవలో తమ సేవలను ఉచితంగా అందిస్తూ కాలక్రమేణా వారికి గౌరవవేతనం ఇవ్వటం జరిగిందని, ప్రస్తుతం హోంగార్డ్స్ గౌరవ వేతనం రోజుకు రూ. 710లుగా ఉందన్నారు. విజిలెన్స్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ట్రాన్స్‌పోర్ట్, ఫైర్ సర్వీసెస్, ఒఎన్‌జిసి, పవర్ ప్లాంట్, సబ్ జైల్, దేవస్థానాలు, మొదలగు శాఖలకు డిప్యుటేషన్‌పై హోంగార్డ్స్ సేవలు అందిస్తూ పోలీస్ డిపార్టుమెంటు గౌరవాన్ని, ప్రతిష్టను అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. హోంగార్డ్స్ ఎవరైనా మృతి చెందినా, పదవి విరమణ చేసినా వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ ఒక రోజు వేతనాన్ని స్వచ్ఛంధంగా ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పిలు పి.శీనివాస్, బి.సత్యనారాయణ, డిఎస్‌పిలు వెంకట అప్పారావు, పి మురళీ కృష్ణారెడ్డి, జయరాం ప్రసాద్, ఎస్ రాంబాబు, బోను అప్పారావు, జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి శివరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముంపులో జగనన్న కాలనీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మిచౌంగ్ తుఫాను కారణంగా గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు సామర్లకోట జగనన్న కాలనీ పూర్తిగా మునిగి పోయింది. ఇ క్కడ నివసిస్తున్న ప్రజలు ఇంటినుంచి కనీసం కాలు భయట పెట్టలేని పరిస్థితి నెలకొంది. దీనికి కారణం కాలనీలో డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించక పోవడమే నని ప్రజలు ఆరోపిస్తున్నారు. జగనన్న కాలనీలో సుమారు 1000 గహాల్లో ప్రజలు నివసిస్తున్నారు. సిఎం జగన్ చేతులమీదుగా ఆర్భాటంగా ప్రారంభోత్సవాన్ని పూర్తి చేశారు. తాగునీరు, విద్యుత్, గ్రావెల్ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలున్నా డ్రెయిన్లు ఏర్పాటు లేకపోవడంతో ఈ వర్షాలకు కాలనీలో చేరిన నీరు బయటకు పోయే అవకాశం లేక కాలనీ అంతా జల దిగ్బంధంలో చిక్కుకుని ఉండిపోయింది. దానితో జన జీవన స్తంభించింది. వంట సరుకులు సైతం బయటకు వెళ్లి తెచ్చుకునే అవకాశం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాలనీలో నిత్యావసర సరుకులు లభించే విధంగా ఇంకా సరైన దుకాణాలు లేకపోవడంతో గత మూడు రోజులుగా వర్షానికి బయటకు వెళ్లలేని పరిస్థితులు ఎదురయ్యాయి.

## మత్స్యకారులకు నిత్యావసరాలను అందించాలి



మత్స్యకారులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

తూపాన్ వల్ల వారం రోజులుగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు నిత్యావసర సరుకులను సరఫరా చేసి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ కోరారు. గురువారం స్థానిక దుమ్ములపేటను ఆనుకుని ఉన్న కాలువలో నిలిపివేసిన బోట్ల యజమానులు, కార్మికులను ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడలో సుమారు 1500 బోట్లపై 10 వేల మంది మత్స్యకారులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత వారం రోజులుగా వీరంతా ఉపాధి లేక కుటుంబ పోషణ గడవక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేవలం వేట నిషేధం సమయంలో మాత్రమే మత్స్యకారులకు పరిహారం ఇచ్చి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటుందని, మిగిలిన సమయాల్లో వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తూఫాన్ ప్రభావంతో మరో రెండు రోజుల వరకూ వేటకు వెళ్ళడానికి అవకాశం లేదని, ఈలోపు తాము ఎలా బతకాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మత్స్య కార్మిక సంఘం నాయకులు తెలిపారు. వేటకు వెళ్లే బోట్, రేషన్ కార్డు ఆధారంగా ప్రతి కుటుంబానికి బియ్యం, నూనె, పప్పు అందించాలని డిమాండ్ చేశారు. మత్స్య కార్మిక సంఘం నాయకులు యు.సత్యనారాయణ, సిహెచ్.రమణి, రాజు, శ్రీను, తాతారావు డిమాండ్ చేశారు.

## ఓటర్ల జాబితా సవరణపై సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక కలెక్టరేట్లోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ తదితర అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు బుధవారం సమావేశం నిర్వ హించారు. గత వారంలో చేపట్టిన ఓటర్ జాబితా సవరణ సంబంధించిన ప్రక్రియను ప్రతినిధులకు విశదీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి ఓటరు జాబితా పరిశీలకులు (పరిశ్రమల శాఖ కమిషనర్) యువరాజు జిల్లాకు రానున్నారని అన్నారు. ఈ నెల ఏడో తేదీ గురువారం సాయంత్రం ఓటర్ జాబితా పరిశీలకులు జిల్లాకు రానున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సంప్రదించవచ్చునని ఆయన సూచించారు. ఈ నెల రెండు మూడు తేదీలలో పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో ఓటరు నమోదు, సవరణల కొరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 1644 పోలింగ్ కేంద్రాల్లో ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులు 12,221 వచ్చా యని తెలిపారు. డిసెంబర్ 9 వరకు మూడు రకాల దరఖాస్తులను స్వీక రించడం జరుగుతుందని తదుపరి ఈ యొక్క దరఖాస్తులను డిసెంబర్ 24 లోపల పరిష్కరించ డం జరుగుతుందన్నారు. ఈనెల ఏడో తేదీ నుంచి ఇవిఎంలపై గ్రామ గ్రామాన ఓటర్లకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి శిక్షణ కొరకు 12 చొప్పున ఇవిఎంలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయ పార్టీ ప్రతినిధుల సందేహాలను నివత్తి చేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు బిజెపి తరపున డి.రాజేష్, వైసిపి తరపున సంసాని వెంకట భాస్కర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డిఆర్‌ఒ సత్తిబాబు

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుల మాత అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం దాత విరాళం అందజేశారు. విజయవాడ పట్టణం రాజంపేటకు చెందిన దొడ్డపనేని రాజనాయుడు రూ.50 వేల విరాళాన్ని అన్నదాన భవన నిర్మాణం నిమిత్తం ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్య నారాయణ రాజులకు అంద జేశారు. ఈ సంద ర్భంగా దాతకు స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసి కృత జ్ఞతలు తెలియ జేశారు.

**పేరు మార్పు**

నేను, **లీల శ్రీ తమ్మిసెట్టి,** తండ్రి: శ్రీ జగదీశ్వరరావు చిక్కం, మాజీ భర్త: శ్రీ పెద్దిరాజు, డో.నెం. 2-35, పట్టింపాలెం (వి), తాడేపల్లిగూడెం (మం), ప॥గో॥జిల్లా, ఆం.ప్ర. 534101. నేను నా భర్త నుండి కోర్టు డిక్రీ నం. హెచ్.ఎం.ఓ.పి. 36/2023 తేదీ 30-10-2023 ప్రకారం విడాకులు తీసుకుని ఉన్నాను మరియు నేను నోటరీ ఎం.వి.ఎస్.రామారావు కొవ్వూరు ముందు ప్రమాణం చేసిన అఫిడవిట్ తేదీ. 04-12-2023 ప్రకారం నా పేరు మార్చుకున్నాను. ఇకపై అన్ని ప్రయోజనాల కోసం భవిష్యత్తులో **లీల శ్రీ ఉప్పునుంతల** గా నా పేరు చలామణిలో ఉండునని తెలియజేయడమైనది.

## ఆడుదాం ఆంధ్రాపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆలమూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో డ్వాక్రా విఒఎలకు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఉపాధి ఎపిడి సత్యనారాయణ, ఎంఇఒ సాలెం రాజు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, కోకో, బ్యాట్మెంటన్ వంటి క్రీడలపై ఆసక్తి గల వారిని యువతను ఎంపిక చేసి టీములుగా ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు స్థానిక గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల విజేతలకు నగదు పురస్కారాలు అందజేస్తారన్నారు. ఆసక్తి కలవారు తప్పక వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సుబ్బరాజు, ఏపీవో ప్రసాద్, ఏపిఎం ధనరాజు, మండల పరిషత్ ఏవో రామ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎంపీ

ప్రజాశక్తి-అమలాపురం

విజయవాడలోని బుధవారం ఎంఎల్‌సి, సిఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తలశిల రఘురాం కుమార్తె వివాహ వేడుకల్లో సిఎం జగన దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమలాపురం ఎంపీ చింతా అనురాధ సిఎం జగన్ దంపతులను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనురాధ తో పాటు వైసిపికి చెందిన మహిళ ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

**పురపాలక సంఘ కార్యాలయము, పిఠాపురం**

ఆర్.ఓ.సి. నెం. 151/2023-ఇ1 తేది.06-12-2023

**టెండరు నోటీసు**

పిఠాపురం పురపాలక సంఘంలో సాధారణ నిధుల నుండి ఈ దిగువ సుదహరించిన పనులు రిజిస్టరు కంట్రాక్టరుల నుండి సీల్డు బాక్స్ టెండర్లు రూ. లక్ష లోపు విలువ గల సివిల్ వర్క్స్ సంబంధించిన 11 పనులకు అంచనా మొత్తం రూ. 10.28 లక్షలు మరియు వాటర్ సప్లైనకు సంబంధించిన 2 పనులకు అంచనా మొత్తం రూ.1.94 లక్షలు వెరసి మొత్తం 13 పనులకు గాను అంచనాలు మొత్తం రూ. 12.19 లక్షలుతో పురపాలక సంఘ కమిషనరు వారిచే గాని లేక వారి ఆమోదము పొందిన వారిచే గాని ది. 20-12-2023వ తేదీ సాయంత్రం గం॥ 04.00 లకు వరకు బాక్స్ టెండర్లు రిజిస్టర్ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు పురపాలక సంఘం కార్యాలయములో స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం॥ 04.30 ని॥లకు అప్పటికి హాజరు అయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును.

**టెండర్లు స్వీకరించుటకు ఆఖరి తేది** : 20-12-2023 సాయంత్రం 04.00 వరకు

**టెండరు షెడ్యూలు నిమిత్తం మున్సిపల్ ఖజానాలో చలానా రూపమున నగదు చెల్లించుటకు దరఖాస్తు చేసుకొనుటకు ఆఖరి తేది** : 18-12-2023 సాయంత్రం 04.00 వరకు

**టెండరు షెడ్యూల్సు యిచ్చు తేది** : 19-12-2023 సాయంత్రం 04.00 వరకు

ఇతర వివరములకు ఈ పురపాలక సంఘ ఇంజనీరింగు విభాగము నందు సంప్రదించవలెను.

సం/- **కమిషనరు,** పిఠాపురం పురపాలక సంఘం

**పురపాలక సంఘ కార్యాలయం, మండపేట**

ఆర్.ఓ.సి. నెం. 84/2022-A1 ది.05-12-2023

**బహిరంగ వేలం నోటీసు**

మండపేట పురపాలక సంఘమునకు చెందిన ట్రావెలర్స్ బంగ్లా (19 షాపులు) నందు గ్రౌండ్ ఫ్లోర్ వద్ద షాపు నెం. 2, 4, 8, 11, 14, 15, 16, 17, ట్రావెల్లర్స్ బంగ్లా (12 షాపులు) నందు గ్రౌండ్ ఫ్లోర్ వద్ద షాపు నెం. 1, 5, 7, 9, 11 మరియు మున్సిపల్ పాత మార్కెట్ (బియ్యం కొట్లు సందు) నందు గ్రౌండ్ ఫ్లోర్ వద్ద షాపు నెం. 8, 9, 10, 11 షాపులకు గెజిట్ 14/2013, ది. 11-02-2013 నిబంధనల మేరకు స్వాధీనపరచిన కాలము నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు ది. 14-12-2023వ తేదీ గురువారం ఉదయం 11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం నందు పాల్గొనదలచినవారు ప్రథమ ధరావత్తు మరియు వేల్యూషన్ ధృవపత్రములతో వేలం నందు పాల్గొనవచ్చును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగం నందు స్వయంగా తెలుసుకొనవచ్చును.

సం/- **కమిషనరు,** మండపేట పురపాలక సంఘం

**IN THE COURT OF THE IInd ADDL. Senior CIVIL JUDGE Court: KAKINADA**

**E. P. No. 30/2022 in O.S. No. 119/2004**

**Between:**

Sri Ventateswara Swamy Vari Devasthanam, P.Mallavaram. rep by its Executive Officer Vaddi Phaneedra Kumar, S/o. Arjunarao (Late) aged 45 yrs., Tresery Colony, Kakinada ........Decree Holder

And

Palivela venkata Sitaramayya (died) and others...... Judgement Debtor's

**2nd JDR:** Palivela (Perivela) Rukmine, W/o.Venkata Seetharamayya, aged 55 yrs, Houseiwfe, C/o. P.V.Krishnayya, D.No.32-3-35, Upstair of CBRM Formacy and Surgicals, Cinema Road, Kakinada.

**3rd JDR:** Palivela (Perivela) Nageswara Rao, S/o.Venkata Seetharamayya, aged 45 yrs, Employee, C/o. P.V.Krishnayya, D.No.32-3-35, Upstair of CBRM Formacy and Surgicals, Cinema Road, Kakinada.

**4th JDR:** Palivela (Perivela) Venkata Kondayya, S/o.Venkata Seethara mayya, aged 43 yrs, Employee, C/o. P.V.Krishnayya, D.No. 32-3-35, Upstair of CBRM Formacy and Surgicals, Cinema Road, Kakinada.

**5th JDR:** Palivela (Perivela) Srinivasa Acharyulayya, S/o.Venkata Seetharamayya, aged 41 yrs, Employee, C/o. P.V.Krishnayya, D.No.32-3-35, Upstair of CBRM Formacy and Surgicals, Cinema Road, Kakinada.

**7th JDR:** Palivela (Perivela) Prameela, W/o. (late) Venkata Ramayya, aged 40 yrs, Housewife, C/o. P.V.Krishnayya, D.No.32-3-35, Upstair of CBRM Formacy and Surgicals, Cinema Road, Kakinada.

**8th JDR:** Paliveia (Perivela) Raghu, S/o. Venkata Ramayya, aged 30 yrs, Employee, C/o.P.V.Krishnayya, D.No.32-3-35, Upstair of CBRM Formacy and Surgicals, Cinema Road, Kakinada.

**9th JDR:** Palivela (Perivela) Venkata Seetharamayya,S/o. Venkata Ramayya, Aged 28 yrs, Employee, C/o.P.V.Krishnayya, D.No. 32-3-35, Upstair of CBRM Formacy and Surgicals, Cinema Road, Kakinada.

పై నెంబరు అమలు గ్రంధములో **2 to 5** మరియు **7 to 9 JDR** లకు శ్రీ కోర్టు వారి ద్వారా ఆర్డర్ 21 రూల్ 54 నోటీసులు ఎన్నిసార్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **28-12-2023** సం॥ తేదీన వాయిదా వేసినారు.మీరు ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయి మీ వాదన తెలియపర్చుకొనవలెను.లేని యడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం) డిక్రీ హోల్డరు తరుపున అడ్వకేట్

**జి.వి.కృష్ణప్రకాష్, అడ్వకేట్,**
ప్రకాశం వీధి, శ్రీరామ్‌నగర్, కాకినాడ, సెల్: 98481 62554

# యానాం వార్తలు

## పల్లపు ప్రాంతాలను పరిశీలించిన ఎంఎల్ఎ



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - యానాం

భారీ వర్షాల నేపథ్యంలో పల్లపు ప్రాంతాలు నీట మునగడంతో స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామితో కలిసి బుధవారం పల్లపు ప్రాంతాలను పరిశీలించారు. కురసాంపేట గ్రామంలో ఇండ్లలోకి నీరు చేరడంతో వాటిని పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్టులు పూర్తిగా వ్యర్థాలతో నిండిపోవడంతో వర్షపు నీరు చేరి కల్వర్టులు పైనుంచి నీరు పోటెత్తుతుందని గ్రామస్తులు ఎంఎల్ఎకు తెలిపారు. కల్వర్టులను ఆధునీకరణ చేయాలని పిడబ్ల్యుడి అధికారులను ఆదేశించారు. 1996లో రూ.35 వేల రుణంతో నిర్మించుకున్న ఇల్లులు ప్రస్తుతం శిథిలాస్థితికి చేరుకున్నాయని, తక్షణమే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ అధికారులు జ్యోతి రాజు, భాస్కర్, సిఐ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లకు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

ఈనెల 14, 15 తేదీల్లో వికలాంగులకు ధృవీకరణ పత్రాలు అందించేందుకు పుదుచ్చేరి నుంచి (ఎముకలు, మానసిక, నరాలు, కళ్ళు, చెవి, ముక్కు,గొంతు) వైద్యులు యానాం విచ్చేయుచున్నారని వైద్య శాఖ అధికారి టి రవిశంకర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దానికి సంబంధించి పేర్లు నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 8, 9, 11 ( శుక్ర, శని, సోమవారం ) తేదీల్లో ఆయా గ్రామాల్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పట్టణ ప్రజలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు కొరకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాత ధృవీకరణ పత్రాలు, రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద, గోపాల్ నగర్ విజ్ఞాన్ భవన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి నివాళులర్పించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు నివాళులర్పించారు. అదేవిధంగా దరియాలతిప్ప, ఫరంపేట, కనకాల పేట, బీమ్ నగర్, వికాస్ కాలనీ, అంబేద్కర్ నగర్, రమాబాయి నగర్, ఆదిఆంధ్ర పేట తదితర గ్రామాల్లో ఉన్న ఆయన విగ్రహానికి ఆయా గ్రామాల ప్రజలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పండు సిద్ధార్థ కుమార్, బలరాం, నక్కల సుబ్బన్న, కనకాల రాజు, కాకి నాగేశ్వరరావు దుగ్గుదుర్తి అనిత, కొమ్ము కుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

నా క్లయింట్లు కొప్పిశెట్టి వరలక్ష్మి, డో.నెం. 102-8-219, జె.ఎల్.బి.నగర్, బొమ్మూరు, తూర్పుగోదావరి జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింట్లు **కొప్పిశెట్టి వరలక్ష్మి మరియు ఇళ్ళ అనంతలక్ష్మి** గార్లకు తాతగారు (లేటు) శ్రీ కొలుసు పెద పోతురాజు, S/o. (లేటు) అప్పన్న మరియు తండ్రి: శ్రీ కొలుసు జనార్ధనరావు (లేటు) గార్ల వారసులై ఉన్నారు. వారి తాతగారు మరియు తండ్రి గార్లకు చెందిన అస్తి యొక్క **1) 446/1945, Dt. 23-2-1945, SRO, రాజమండ్రి, 2) 1833/1948, Dt. 12-5-1948, SRO, రాజమండ్రి, 3) 3374/1955, Dt. 8-8-1955, SRO, రాజమండ్రి, 4) 3428/1945, SRO, రాజమండ్రి,** నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులు ది. 01-12-2023వ తేదీన నా క్లయింటు దేవీచౌక్ సెంటర్ నందు 4 దస్తావేజులు జిరాక్స్ తీయించుకొను నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను కనిపించ లేదు. కనుక పై నెంబర్లు గల దస్తావేజులు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్వవలసిందిగా కోరుచున్నారు. దొరికిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

**కె.నరేంద్రకుమార్, అడ్వకేటు**
డో.నెం. 18-7-14/1, 1వ వీధి, లింగంపేట, రాజమండ్రి, సెల్: 9948175317

**IN THE COURT OF 2ND ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA**
**E.P. No. 67/2023 in O.S. No. 248/2018**

Between:
**PEMMADI PRASADA RAO** ...DHr
and
**RAJARAPU SUBRAHMANYAM**
S/o. R.V.V. Subbarao, Multi Health Supervisor D.No. 68-9-17, SBI Colony, Ashok Nagar, Kakinada. ...JDr

పై నెంబరు E.P. 67/2023 అమలు గ్రంథంలో వాది డిక్రీహోల్డర్ వారు JDr యొక్క జీతము డిక్రీ బాకీ నిమిత్తం జప్తు చేయించమని కోరుచూ దాఖలు చేసిన అమలు గ్రంథములో నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ఈ ప్రకటన జారీ చేయించడమైనది. పై నెంబర్ E.P. 67/2023 వాయిదా **ది. 29-12-2023 వాయిదా** ఉన్నందున JDr స్వయంగా గానీ లేదా వకీలు గారి ద్వారా గానీ **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై అభ్యంతరములు తెలుపని యెడల మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**అవసరాల నాగరాజు,** B.Sc., B.L., అడ్వకేట్
డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్, కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.05-12-2023 సెల్: 99128 41155

**మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**
**O.S. No. 145/2023**

*Between:*
Betha Srinivasa Rao
Betha Varalaxmi ...*Plaintiffs*
AND
Ganisetti Venkata Giribabu, S/o. Ganisetti Vijaya Bhaskar, Hindu, age 42 years, R/o. D.No. 3-374, Lalacheruvu Spinning Mill Colony-2, Lalacheruvu, East Godavari District, S.C.J.C. ...*Defendant*

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నందున పై కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచునది ఏమనగా, **ది. 20-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి ఎండి.ఎం.చిస్తి
07-12-2023 అడ్వకేట్, రాజమండ్రి